తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
25 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- అంచెలంచెలుగా మార్పు తీసుకువస్తున్నాం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అంచెలంచెలుగా అభివృద్ధి వైపు మార్పు తీసుకురావడానికి నిరంతరం కష్ట పడుతున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో ఎస్సి కార్పోరేషన్ ఆధ్వర్యంలో జరిగిన దళిత మేధావుల, మహాత్మా గాంధీ ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ అభినందన సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

వార్త మెయిన్ 3లో



## చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన

- 13వ రోజుకు చేరిన సమ్మె
- డైలీ వేజ్ వర్కర్లకు కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి
- గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావుద్

**ఏటూరునాగారం, సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఐటిడిఏ ముందు చేస్తున్న నిరవధిక సమ్మె 13వ రోజు కార్మికులు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్గి చిరంజీవి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండీ దావుద్ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలు, హాస్టల్లో డైలీవేజ్, కాంటినెంట్, పార్ట్ టైం వర్కర్లుగా పనిచేస్తున్న వారికి గత 30 సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు ఇచ్చారు. దానిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు మిగతా 9లో..

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నిర్మల్ రూరల్,సెప్టెంబర్24(జనం సాక్షి) :** నిర్మల్ పట్టణ అభివృద్ధికి 57 కోట్ల రూపాయల నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి బీజేపీ నాయకులు బుధవారం ప్రియదర్శిని నగర్,గాంధీ చౌక్ ప్రాంతాలలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసమ్మరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకులు పట్టణ సుందరీకరణ పేరిట నిధులను పక్కదారి పట్టించి ధనార్జన చేసుకున్నారని ఆరోపించారు.ఫుట్ పాత్ ల నిర్మాణం పేరిట నిధులను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు.నిర్మల్ పట్టణ అభివృద్ధికి గతంలో ఎన్నడు లేని విధంగా 57 కోట్ల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషి చేయడం హర్షణీయం అన్నారు.ఈ అభివృద్ధిలో భాగంగా పట్టణంలో సీసీ రోడ్లు,డ్రైనేజ్ ల నిర్మాణానికి 15 కోట్లు అలాగే కేంద్ర ప్రభుత్వ స్వచ్ భారత్ మిషన్ పథకం ద్వారా 42 కోట్లతో ఎస్ టి పి ప్లాంట్ ల ఏర్పాటుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడెపు సుధాకర్,అదుముల్ల పద్మాకర్,ఒడిసెల అర్జున్,ఆకుల కార్తీక్, జుట్టు దినేష్,కొండా జి శ్రావణ్,రామోజీ నరేష్,కన్నా,రాజు తదితరులు పాల్గొన్నారు

## బొమ్మల గుడి ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :** అటవి, పర్యావరణ, దేవధాయ మంత్రివర్యులు కొండా సురేఖమురళి ధర్ ఆశీస్సులతో, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ సహకారంతో శ్రీ కాశి విశ్వేశ్వరా స్వామి దేవాలయం(బొమ్మల గుడి ) కరీమాబాధ్ ప్రాంతంలో గల ఈ ఆలయం ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం బుధవారం నిర్వహించారు.నూతన చైర్మన్ ధర్మకర్తలు షేర్ల శ్రీధర్ చైర్మన్ గా,ఆకుల నరేష్ పటేల్, కొండపలకళ నాగరాజు, గుడికందుల కవితరాణి, గాలి త్రివేణి ధర్మకర్తలుగా, ప్రధాన అర్చకులుగా శంకర ఆచార్యులు, ఈవో సుదర్శన్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేపియ్యడం జరిగింది.. అనంతరం నూతనంగా ఎన్నుకో పడిన కమిటీ కి సన్మానం కార్యక్రమం షేర్ల కిషోర్ 39 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మరవి, నాగపూరి సంజయ్ బాబు,మెడిది రజిత మధు, బాసాని శ్రీనివాస్, ఆలయ అభివృద్ధి కమిటీ వలిశెట్టి అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడికందుల క్రాంతికుమార్, 39వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు శ్రీరాముల రజిత, మహిళా నాయకులు కన్నీబోయిన సునీత, వంటల మల్లమ్మ, వంగర కోటి, షేర్ల భరత్, తదితరులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు..


## వరి ధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి



- అదనపు కలెక్టర్ సంధ్యారాణి

**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** 2025-26 వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన వరిధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీక్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పు డు ఓ.పి.ఎం.ఎస్‌లో నమోదు చేయాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు జరగకుండా, జాగ్రత్త పడాలన్నారు. శుభ్రపరచిన ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావు గా కొనసాగించాలన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, డీఎస్ వో కిష్టయ్య, పౌర సంబంధాల జిల్లా మే నేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా కో-ఆపరేటివ్ నీరజ, ఏ డి ఏ దామోదర రెడ్డి, ఐకెపి, సహకార శాఖల సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకి ప్రత్యేక పూజలు చేసిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్



**ఆత్మకూర్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** ఆత్మకూరు మండలంలోని వేణు గోపాలస్వామి భజన మండలి ఆధ్వర్యం లో శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్స వాల సందర్భంగా బుధవారం రోజు 3వ రోజు అమ్మవారు చంద్రగంట అలంకార రూపములో అమ్మవారికి ఆత్మకూర్ మండల మాజీ పాక్స్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ దంపతులు గూడెప్పడ్ మార్కెట్ డైరెక్టర్ కాడబో యిన రమేష్ దంపతులు పూజలో పాల్గొనడం జరిగింది. ఇందులో ఆత్మ కూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తనుగుల సందీప్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైరాల సుగ్రీవ్ రాసమల్ల రామకృష్ణ ఉప్పుల సురేష్ ఉప్పుల దేవేందర్ బుర సాయి మాధవ్ పైండ్ల సంతోష్ వైనల భారతమ్మ భక్తులు పాల్గొన్నారు.

## మిలీనియం క్వార్టర్స్‌లో ఘనంగా దుర్గామాత పూజలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** మూడవరోజు దుర్గామాత అన్న పూర్ణాదేవి అవతారంగా అలంకరణ చేసి పూజించారు భూపాలపల్లి పట్టణంలో మిలీనియం క్వాటర్స్ సుభాస్ కాలనీ నందు కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేకంగా ఇష్టమైన నైవేద్యాలను కాలనీవాసులు ఒక్కొక్కరు ఒక్కొక్క రకమైన రుచికరమైన ప్రసాదాలు తయారుచేసి అమ్మవారికీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం



**మహదేవపూర్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని సిడిపిఓ ఏ రాధిక అన్నారు. బుధవారం రోజున సిడిపిఓ ఆధ్వర్యంలో సూరారం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రమాదేవి పోషణ మాసంకార్యక్రమం నిర్వహించారు. సూరారంఅంగన్వాడీ సెంటర్లో పోషణమాసవారోత్సవాల కార్యక్రమానికి గర్భిణీలు.బాలింతలు. పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ అయిత రాధిక మాట్లాడుతూ. పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల అనారోగ్యానికి గురవుతామని తప్పకుండా ఆకుకూరలు కూరగాయలు. పండ్లు. పాలు. వంటి పోషకాహారాలను తీసుకోవాలని వీటిద్వారా శరీరానికి పోషకాలు అందుతాయని సిడిపిఓ సూచించారు. ఈ పోషణమాసంలో సూపర్వైజర్ రమాదేవి. పంచాయతీ కార్యదర్శి అంజలి. అంగన్వాడీ టీచర్లు. అంజలి. చంద్ర శాంత. ఆయాలు పాల్గొన్నారు.

## కివి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** తెలంగాణ సంస్కృతి సాంప్ర దాయాలకు ప్రతీక అయినటువంటి బతుకమ్మ పండుగ పురస్కరించుకొని కరీమాబాదులోని కివి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాఠశాల ఆవరణలోని మైదానంలో ఘనంగా బతుకమ్మ వేడుకల ను నిర్వహించారు ఈ సందర్భంగా తీరొక్క పూల తోటి బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ పాటల నృత్యాలతో ఎంతో ఆనందంగా వేడుకగా జరుపుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ ,పాఠశాల డైరెక్టర్ దాసిరజని, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# యువతలో సమాజ సేవ, జాతీయతే లక్ష్యముగా ఎన్ఎస్ఎస్




**వరంగల్ ఎంజీఎం, సెప్టెంబర్ 24(జనంసాక్షి):** జాతీయ సేవా పథకం ఆవిర్భావం సందర్భంగా ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్థాపించి 56 ఏళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. గాంధీజీ ఆశలమేరకు సామాజిక నిర్మాణంలో యువత ప్రధాన పాత్రధారులు కావాలని ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి ద్వారా జాతి పునర్నిర్మాణంలో యువత ముఖ్యపాత్ర పోషించాలని గాంధీజీ గారి విశ్వాసము ,దీనికోసం జాతీయస్థాయిలో విద్యార్థులకు ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వం ఎన్నో కమిటీలు సుమారు 20 సంవత్సరాలు(1948ు1969) శ్రమించిన తర్వాత అప్పటి కేంద్ర విద్యా శాఖ మంత్రి వి కే ఆర్ వి రావు విద్యాశాఖ మంత్రి చే గాంధీజీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 24న 1969 లో 37 విశ్వవిద్యాలయంలో 40 వేల మంది వాలంటీర్లతో జాతీయ సేవా పథకం (నాకోసం కాదు మీకోసం) అనే ఉద్దేశంతో ప్రారంభించబడ్డ (ఎన్ఎస్ఎస్ ప్రస్తుతం 42 లక్షల మంది వాలంటీర్లతో విరాలజిల్లుతుంది) జాతిని జాగృతి పరచి తద్వారా దేశాన్ని ఉజ్వల భవిష్యత్తులోకి నడిపించడంలోనూ ,సామాజిక సేవలలో విద్యార్థులను భాగస్వామ్యులను చేసి వారి వ్యక్తిత్వం వికాసానికి కృషి చేయడం మరియు విద్యార్థి (యువత) నిరాశ నీ స్పృహ లతో, అనవసరం ఆవేశాలతో హింస మార్గం వైపు మరలకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నమే ఎన్ఎస్ఎస్ .విద్యార్థులు చదువుకుంటూ సమాజ సేవ ద్వారా తమ వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి పరచడమే దీని యొక్క ముఖ్య లక్ష్యం . విద్యార్థులలో జాతీయ భావాలను, సమాజ సేవ , శ్రమించే తత్వం , నాయకత్వ లక్షణాలను ,సమాజ రుగ్మతలపై స్పందించే గుణము, శ్రమ విలువ తెలుసుకోవడం ,నలుగురితో కలిసి పనిచేయడం ,దేశభక్తి అన్నిటికంటే ముఖ్యంగా చదువుకుంటూ సంఘ సేవ చేసే అపురూపమైన అవకాశాన్ని ఈ ఎన్ ఎస్ ఎస్ కలిగిస్తుంది. ప్రస్తుతం వాలంటీర్లు ప్రజలకు వివిధ రుగ్మతలైన మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా, మూఢనమ్మకాలు, రక్తదానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను పెంచడం, హెచ్ఐవి ఎయిడ్స్ ,సే నో టు ప్లాస్టిక్, ఓటర్ చైతన్య కార్యక్రమం, స్వచ్ఛభారత్ తదితర ప్రోగ్రాంల ద్వారా చైతన్యం కలిగి ప్రజలను చైతన్య పరుస్తూ ఒక మంచి పౌరునిగా సమాజ శ్రేయస్సుకు దేశం కోసం యూనిఫామ్ లేని సైనికులుగ పాటుపడే తత్వాన్ని అలవర్చుంది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు దేవి శ్రీ ప్రసాద్ ,చిరంజీవి ,సాయి హర్షిత్, ప్రణీత్ పాల్గొన్నారు.

# సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి కృష్ణ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో సింగరేణి వర్క్ పీపుల్, గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంపెనీ లెవెల్ బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా, ప్రతీ సింగరేణి ఉద్యోగి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలంటే ఆరోగ్యంగా ఉంటేనే అది సాధ్యమవుతుందని అన్నారు. సింగరేణి ఉద్యోగులు క్రీడలపై ప్రత్యేక దృష్టి పెడితే ఆరోగ్యంగా ఉన్నప్పుడే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకుంటారని సూచించారు. భూపాలపల్లి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తుండటం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ కేటగిరిలల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ అడిషనల్ ఎస్పీ నరేష్‌నాయక్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మాతకు మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతుల పూజలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి జవహర్ నగర్ కాలనీలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఆవరణలో ఉన్న దుర్గాదేవి ఆలయాన్ని బుధవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతిలు సందర్శించి అన్న పూర్ణ దేవికి గా దర్శనం ఇచ్చిన దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉగ్యోగి వెలంగదుల శంకరయ్య, సుజాతలు దుర్గా అమ్మవారికి చేయించిన మకర తోరణంను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జ్యోతి దంపతుల చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకుల వారికి అందచేయడం జరిగింది. అదే విధంగా భూపాలపల్లి మంజూరునగర్‌లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవిశర న్నవ రాత్రి ఉత్సవాలలో అమ్మవారికి అభిషేకం, చండీ పారాయణం నిర్వహించారు.



## మీ భద్రత మా బాధ్యత

- ఎస్సై చెన్నకేశవులు



**బచ్చన్నపేట ఆగస్టు 24 (జనంసాక్షి):** ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత అని బచ్చన్నపేట మండల ఇన్చార్జి ఎస్ఐ చెన్నకేశవులు అన్నారు. బుధవారం యువతకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాటు నేర్చుకోవద్దని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని భవిష్యత్తులో అందరికీ ఆదర్శంగా ఉండే బాధ్యత నేటి యువతకే ఉన్నదని అన్నారు. ప్రజలు ప్రమాదకరమైన విషయాలలో జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన నేరుగా పోలీస్ స్టేషన్ కానీ 100 కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నర్సిరెడ్డి. నవీన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని, ఈ ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సింగరేణి, మునిసిపల్, పోలీసు అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. బుధవారం వివిధ శాఖల అధికారులతో కలిసి క్రిష్ణకాలనీ అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా ఉత్సవాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుద్ధ్యం, భద్రత, ఆరోగ్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అంబేద్కర్ స్టేడియంలో గతేడాది జరిగిన దసరా ఉత్సవాల్లో కొంతమంది అల్లరి మూకలు గొడవ చేశారని, ఈసారి అలాంటి గొడవలు జరగకుండా పోలీసు అధికారులు తగిన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని పోలీసులకి సూచించారు. ఉత్సవాలు ప్రజాస్వామ్య పండుగలా అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.

# రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు నిరాహార దీక్ష

- లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం దగ్గర పోస్టర్ రిలీజ్ చేసిన
- డిఆర్ఎస్ అధ్యక్షులు జాడి రామరాజు నేత



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 24(జనంసాక్షి):** సెప్టెంబర్ 24 బుధవారం మంగపేట మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు రావుల జానకిరావు ఆధ్వర్యంలో మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం దగ్గర బీజేపీ నాయకులు రెవిన్యూ డివిజన్ సాధన సమితి అధ్యక్షులు జాడి రామరాజు నేత రెవిన్యూ డివిజన్ ఆమోదం కోసం 48గంటల నిరాహార దీక్ష పోస్టర్ రిలీజ్ చేశారు. అదేవిధంగా రెవిన్యూ డివిజన్ ఆమోదం వలన ఏజెన్సీ ప్రాంతంలోని గత 40సంవత్సరాల కింద పోడుకొట్టి సాగు చేసుకుంటున్నా భూములకు హక్కు పత్రాలు వచ్చే అవకాశం ఉంటాయని, భూమి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అదేవిధంగా ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండల లో ఉన్నా రైతులకు సామాన్య ప్రజలకు ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండడం వలన పంట నష్టపోయిన రైతులకు ఏంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించే అవకాశలు ఉంటాయని అన్నారు. అదేవిదంగా ఏజెన్సీ ప్రాంత రైతులు సాగునీరు లేక పోవడం వలన లక్ష ఎకరాలు భూమి బీడు పోతున్నా భూములకు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి రైతులకు సాగు నీరు త్రాగునీరు వచ్చే అవకాశం ఉంటాయని అన్నారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత నాయకులు మేధావులు పత్రిక మిత్రులు ప్రజా సంఘాల నాయకులు ఆలోచించండి అర్థం చేసుకొని ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ కోసం చేసే నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చెయ్యండి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామిడి సురేష్, పటేల్ మాజీ మండల అధ్యక్షులు ఎర్రంగాని వీరన్ కుమార్, పోడెం రవీందర్, రామగాని నరేందర్, కాసర్ల మల్లారెడ్డి, బొల్లికొండ సాంబయ్య, బడే జగన్, నీదిదవల శ్రీనివాస్, కొట్టుగోసు ప్రసాద్, గుండారపు రోహీత్ కుమార్, గుండా యాదగిరి, తోలెం శంకర్, కొమురం కన్నయ్య, కుమ్మరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆసుపత్రుల్లో నిర్వహించే స్కానింగ్ సెంటర్లు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ చెప్పారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా మెడికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ సెంటర్ లతో పాటు ఇప్పటికే ఉన్న స్కానింగ్ సెంటర్లకు అనుమతి గురించి అడ్వైజర్ కమిటీ ముందు ఉంచామన్నారు. ఆరోగ్యశాఖ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగరాజు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్ష చేయడం చట్టరీత్యా నేరం వీరికి కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. సెక్స్ రేషియో తక్కువగా ఉన్నటువంటి మండలాలు ఒడితల, రేగొండ, కాటారం, చెల్పూర్, మహాముత్తారం, ఆజాంనగర్ లలో విదుతలవారీగా ఆశలకు ఏఎన్ఎం లకు సమావేశం నిర్వహించి డాక్యుమెంట్ ఫిల్మ్ ద్వారా మోటివేట్ చేసే విధంగా ప్లాన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి తో పాటు కవిత, అనీషా, సుధాకర్, ప్రసాద్ శ్రీదేవి, శౌరిల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంభించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 363వ సారి పేరపల్లి ఉదయ్ కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి బంధు మహేందర్



**తొర్రూరు , సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** తొర్రూరు మండలంలోని నిర్మాణా లు పూర్త యిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేద లబ్ధిదారులకు పంపిణీ చేయాలి సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా గత ప్రభుత్వం లో కోట్ల రూపాయలు వెచ్చించి రెండు పడక గదుల ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి ఉన్న ఇండ్లను గత ప్రభుత్వం పంచక పోగా ప్రజాపాలన వచ్చిందంటూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపిస్తే రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇండ్లు పంపిణీ చేయకుండా విస్మరించడం ఎంతవరకు సమంజసం అని విమర్శిం చారు. రాజకీయ నాయకులు మారిన ఏమున్నది గర్వకారణం అని అనేలా గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా ఏమున్నది అనిపించేలా ప్రస్తుత ప్రభుత్వ వ్యవహారం ఉన్నదని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల లాగానే పూటకో మాట చెప్పి కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతుందని.. ఇప్పటి వరకు పంపిణీ చేయకుండా ఉండడం సరి కాదని ఇప్పటికైనా పూర్త యిన డబల్ బెడ్ రూములు అర్హులైన నిరుపేదలకు అందించాలని సిపిఐ మండల సమితి డిమాండ్ చేస్తుంది.

# వైద్య శిబిరం ఏర్పాటు




**దస్తూరాబాద్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని అకొండపేట గ్రామ పంచాయతీ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసామని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి జ్వర పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. అందులో ముగ్గురు జ్వరం తో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. జ్వరం రాకుండా ముందస్తు గా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించామని తెలిపారు.సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్నాయని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవసరమైన మందులను పంపిణీ చేసామని, పౌష్టిక ఆహారం ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతలు, పరిసరాల పరిశుభ్రతలు, ఆరోగ్య సూత్రాల గూర్చి ప్రజలకు వివరం చామని తెలిపారు. వేడిచేసి కాచి వడబోసిన నీళ్ళు త్రాగాలని, వేడి వేడి ఆహర పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. చుట్టూ ఉన్నా పరిస రాలు అపరిశుభ్రంగా ఉంటే దోమలు ఎక్కువగా నిల్వ ఉంటాయని వాటి వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి శైలేంద్ర కన్నయ్య, గంగామణి, మల్లేష్, గోదావరి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

**ఖానాపూర్ సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల స్థితిని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీ డీవో రత్నాకర్ రావుతో కలిసి పరిశీలించారు. బుధవారం మండల లలోని మస్కాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కూల కశంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.



# సీసీ కెమెరాలతో రక్షణ

• నెన్నెల ఎస్సై ప్రసాద్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, (జనంసాక్షి):** సీసీ కెమెరాలతో రక్షణ ఉంటుందని నెన్నెల ఎస్సై ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గంగారాం గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు చల్ల స్వామి రెడ్డిని ఆదర్శంగా తీసుకొని షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాలు షాపుల యజమానులకు ఇంటి భద్రతతో పాటు ఇతరులకు కూడా సహకారం అందించిన వారు అవుతార న్నారు. నేరాల నియంత్రణకు కెమెరాలు కీలకంగా వ్యవహరిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణకు సహక రించాలని కోరారు. అనంతరం నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. గ్రామంలోని ప్రజలు ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని తెలిపా రు. ఈకార్యక్రమంలో గంగారాం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాడి రాజ్ కుమార్, ఆవడం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుర్గం రవీందర్, నాయకులు శ్రీరాముల దేవేందర్, మహ్మద్ జలీల్, దుర్గం శ్రీనివాస్, కస్తూరి పోశం, దుర్కి స్వామి స్వామి, ప్రశాంత్, మహేష్, రాజేందర్, మధుకర్, హరీష్ పాల్గొన్నారు.

# ఖానాపూర్లో ప్లాస్టిక్ పై రైడ్

• నిబంధనల ఉల్లంఘనపై చర్యలు



**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి):** ఖానాపూర్ మున్సిపల్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు, నగరంలో నిబంధ నలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వినియోగం, అమ్మకాలు జరుపుతున్న సంస్థలపై ప్రత్యేక డ్రైవ్ (రైడ్) నిర్వహించబడిం ది. ఈ కార్యక్రమంలో అనుమతించని మైక్రో ప్లాస్టిక్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను వాడిన మరియు విక్రయించిన యజమానులపై ఫైన్లు విధించబడ్డాయి.ఈ రైడ్ లో శానిటరీ ఇన్స్పెక్టర్ పోశెట్టి, ఇన్వార్మెంట్ ఇంజినీర్ చేతను, శానిటేషన్ సూపర్వైజర్ మనల శంకర్, మరియు సిబ్బంది నరేందర్, నాగరాజు పాల్గొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థా లపై నియంత్రణ కోసం మరియు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా, ఇలాంటి చర్యలు మున్ముందు కూడా కొనసాగించబడతాయి. ప్రజలు సహకరించాలని, నిబంధ నలకు అనుగుణంగా మాత్రమే వ్యాపారాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసారు.

# పెద్దకర్మకు హాజరైన నాతరి స్వామి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, (జనంసాక్షి):** బెల్లంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొండబత్తిని రఘురాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం కొండబత్తిని రఘురాం పెద్దకర్మకు టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నా తరి స్వామి హాజరై నివాళులు అర్పించారు. రఘురాం కుటుంబ సభ్యులను పరా మర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రముఖ కాం ట్రాక్టర్ సిరాజ్, పద్మశాలి సంఘం నాయకులు రామ్మోహన్, దత్తుమూర్తి, యూత్ కాంగ్రెస్ నాయకులు మారపాక వంశీ, రాజలింగు, సుంకరి దత్తయ్య పాల్గొన్నారు.

# అపోహలు వీడి అవయవ దానానికి ముందుకు రావాలి

• బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, (జనంసాక్షి):** ప్రజలు అపోహలు వీడి అవయవ దానానికి ముందుకు రావాలని బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ కోరారు. బుధవారం ఆయన బెల్లంపల్లి మండలం బుధాకుర్దు గ్రామంలో ఏర్పాటు చేసిన నేత్రదాత జంగంపల్లి రాజారాం సంస్మరణ సభలో పాల్గొని మాట్లాడా రు. జంగంపల్లి రాజారాం కుటుంబ సభ్యులు భార్య జంగపల్లి లక్ష్మి, కుమా రుడు శ్రీకాంత్, కుమార్తెలు, అల్లుళ్లు, కుటుంబ సభ్యులను అభినందించి ప్రశంస పత్రం అందించి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ ప్రతి మనిషికి మరణం తప్పదని, జీవించినపుడు ఇతరులకి సహాయపడాలని, జంగపల్లి రాజారాం నేత్రదానం ద్వారా మరణించిన కూడా జీవిస్తూ ఆయన నేత్రాల ద్వారా ఈ ప్రపంచాన్ని చూస్తున్నారని అన్నారు. వీరి స్ఫూర్తితో మరింత మంది అవయవ దానాలకి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సదశయా ఫౌండేషన్ ప్రధాన కార్యద ర్శి లింగమూర్తి మాట్లాడుతూ నేత్రదాత జంగపల్లి రాజారాం కుటుంబ సభ్యుల స్ఫూర్తితో ప్రజలందరూ మరణించిన తరువాత నేత్ర, అవయవ, శరీరాలు వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని, నేత్ర దానం చేసినపుడు మరణించిన తరువాత ఎనిమిది గంటల లోపు మరణిం చిన వ్యక్తి యొక్క కళ్లలోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని వివరిం చారు. నేత్ర దానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించి, మరణిం చిన ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలంద రూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో అవయవాలు అవసరం ఉన్న ఎనిమిది మంది ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని అన్నారు. శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకు అందించి కొన్ని వేల వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్సకు ఉపయోగపడే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్, ప్రధాన కార్యదర్శి ఇప్పరవి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తొంగల మల్లేష్, జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు నిచ్చకోల రాజన్న, కార్యవర్గ సభ్యులు దోలి సుకుమార్, భీమిని కనకయ్య నేత్రదాత కుటుంబ సభ్యులు, బుధకుర్దు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణిలో రెండు రోజులపాటు కంపెనీ స్థాయి పోటీలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా వర్క్ పీపు ల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 కు గాను గత రెండు రోజులు గా సింగరేణి కంపెనీ స్థాయి బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలను కృష్ణ కాలనీ మినీ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. పోటీల ముగింపు కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరైనారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జి యం మాట్లాడుతూ - ఆటలో పాల్గొన్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన కంపెనీ స్థాయి పోటీలలో సింగరేణి స్థాయిలో ఓరల్ ఛాంపియన్షిప్ రామగుండం-3 మరియు భూపాలపల్లి ఏరియా లు కలిసి మొదటి స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. రామగుండం -1 రామగుండం 2 ఏరియా లు కలిసి రన్నరప్ గా నిలిచారు మిస్టర్ సింగరేణిగా సుంకరి శ్రీనివాస్ రెడ్డి కే టి కే 6 ఇంక్లైన్, కోల్ కట్టర్, బెస్ట్ స్ట్రాంగ్ మెన్ బానోతు రమేష్, కే టి కే 6 ఇంక్లైన్ ట్రామర్, బెస్ట్ స్ట్రాంగ్ ఉమెన్ గా దువ్వ అనూష, కేటీకే 5ఇంక్లైన్ జనరల్ అసిస్టెంట్, బెస్ట్ లిఫ్టర్ గా కోరం అనిల్ కుమార్, కన్వేయర్ ఆపరేటర్, కొండాపూర్ సిఎస్పి, మణుగూరు గార్లు గెలుచు కున్నారు. విజేతలుగా నిలిచినా క్రీడాకారులందరిని తదుపరి జరుగబోయే కోల్ ఇండియా పోటీలలో స్వర్ణ పతకాలను సాధించి సింగరేణి విజయ పతాకాన్ని రెపరెపలాడేలా కృషి చేయాలని కోరుతూ జి యం క్రీడాకా రులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్ ఓ టు జిఎం ఎస్. కవింద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సీఎం ఓ ఐ ఏ ప్రతినిధి నజీర్, ఏఐటీయూసీ ప్రతినిధి రాజమౌళి , ఐఎన్టియుసి బెతెల్లి మధుకర్ రెడ్డి క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్, న్యాయం నిర్ణేత లుగా ఏసప్ప , మహమ్మద్ ఇంతియాజ్, మల్లేష్ యాదవ్, ఎం హనుమంత్ రాజ్ హైదరాబాద్ స్పోర్ట్స్ సూపర్వైజర్స్, జాన్ వెస్లీ, మణుగూరు అశోక్ , శ్రీరాంపూర్ నరేందర్ రెడ్డి, రామగుండం 2 , హెచ్. రమేష్ రామగుండం- 1 పర్స శ్రీనివాస్ భూపాలపల్లి స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, క్రీడా కారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నలుగురి రిమాండ్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, (జనంసాక్షి):** ఇంటికి నిప్పు పెట్టి దగ్ధం చేసే ప్రయ త్నం చేసిన వారిలో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు బెల్లం పల్లి నియోజకవర్గం నెన్నెల ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నెల రోజులక్రితం నెన్నెల మండలం ఆవడం గ్రామంలో మూడేపల్లి తిరుపతి ఇంటిపై దాడి చేసి ఇంటిని అగ్నిపెట్టి దగ్ధం చేయడానికి ప్రయత్నించి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వారిలో నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి జైలుకు పంపినట్టు తెలిపారు. గంగారాం గ్రామానికి చెందిన దుర్కి అనిల్ అనే యువకుడు తన తల్లికి ఆవడం గ్రామానికి చెందిన మూడేపల్లి తిరుపతికి మధ్య ఉన్న అక్రమ సంబంధం విషయంలో కలత చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనిల్ మృతికి కారణం ఆవడం గ్రామానికి చెందిన మూడేపల్లి ఏ మంగలి తిరుపతి అని గంగారం, ఆవడం, చిత్తపూర్ గ్రామాలకు చెందిన మొత్తం 30 మంది యువకులు తిరుపతి ఇంటిపై దాడికి దిగారు. శాంతిభద్ర తల నేపథ్యంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులను నెట్టేశారు. ఈక్రమంలో పెద్ద ఎత్తున ఘర్షణ చోటు చేసుకుంది. ఇంటిపై దాడి చేసి ఇంటిని మంట పెట్టి కాల్చిన విషయంలో మంగలి తిరుపతి భార్య మూడేపల్లి శోభారాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేసిన 30 మందిపై కేసు నమోదు చేశామ న్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అందులో నుంచి నలుగురు నిందితులు గంగారాం గ్రామానికి చెందిన నరిగే మల్లేష్, నరిగే రాజ్ కుమార్, సౌద సందీప్ కుమార్, చిత్తపూర్ గ్రామానికి చెందిన గంధం సాయి సుష్మంత్ లను అదుపులోకి తీసుకొని జ్యుడీషియల్ రిమాండ్ 14 రోజులకు ఆసిఫాబాద్ జైలుకు పంపించామన్నారు.

# వైభవంగా దేవి శరన్నవరాత్రులు

• బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో అన్నదానం

**పరకాల, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** పరకాల పట్టణ బిజెపి నాయకు లు బెజ్జంకి పూర్ణచారి, వాణిశ్రీ దంపతుల ఆధ్వర్యంలో స్వర్ణకార సంఘం నిర్వహించిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని బుధవారం రోజున అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, కొలనుపాక భద్రయ్య, మార్త బిక్షపతి, గోగుల రాజిరెడ్డి, మేకల రాజ వీరు, పాలకుర్తి తిరుపతి, ఆకుల రాంబాబు, కట్టగాని శ్రీకాంత్, పుట్ట రవీందర్, ఎద్దులాపురం శ్రవణ్ కుమార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కులోన్మాద, మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపు



**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24(జనంసాక్షి):** దేశంలోని కులోన్మాద మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండలం వెంకన్న పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో వారోత్సవాల పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పూలమాలవేసి కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాల నిర్వాణలో భాగంగా పూలే విగ్రహం కు నివాళలర్పించడం జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని విగ్రహ వద్ద జరిగిన కార్యక్రమానికి సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామ్రేడ్ మండల వెంకన్న పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో పూలే సావిత్రి బాయి పూలే కు విద్య నేర్పించి స్త్రీకి విద్య కావాలని మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకంగా సనాతన ధర్మాలకు వ్యతిరేకంగా సతీ సహగమునకు వ్యతిరేకంగా చైతన్య వంతమైనటువంటి కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్రజలను చైతన్య పరచడం జరిగింది నాడు సతీ సహగమనానికి మను వాదాన్ని వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగితే నేడు దేశంలోని మోడీ ప్రభుత్వం మరో ధర్మ శాస్త్రమును అమలు చేయాలని పాటించాలని సృష్టికి మూలం దేవుడిగా ప్రచారం చేస్తూ వాటిని వ్యతిరేకించే కవులు రచయితలపై దాడులు హత్యలు దళిత మైనారిటీల పై దాడులు హత్యలు అత్యాచారాలు కొనసాగిస్తున్నారని ప్రశ్నించే వారిపై నక్సలైటు గా దేశ ద్రోహులుగా ముద్రలు వేసి హత్యలు కొనసాగిస్తున్నారు. పేద ప్రజలు తినే తిండి పై సైతం ఆంక్షలు విధిస్తూ దాడులు హత్యలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కులోన్మాద మతోన్మాద పాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ శివారవు శ్రీధర్, కామ్రేడ్ గుజ్జు దేవేందర్, డివిజన్ నాయకులు సామ పాపయ్య, పర్వత కోటేష్, సబ్ డివిజన్ నాయకులు సయ్యద్ నిజాముద్దీన్, గుజ్జు కృష్ణవేణి, సామ రజిత, గుండెల కృష్ణ, కల్పన, మునిత ఎండి, కవిత, ధర్మారపు ముత్తయ్య, అల్లి ఏకాంబరం,గువ్వ శ్రీను, కొమరయ్య, శివారపు శారద, కళ్యాణ్, భావుసింగ్ పాల్గొన్నారు.

# వనిత టీ స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామపంచాయతీ కార్యాల యం సమీపంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిదిగా హాజరై ప్రారంభించారు. అనం తరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్థికసావలంబన కల్పించాలనే లక్ష్యంతో అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తు న్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజ కవర్గంలోని 7మండలాల మహిళా సంఘాలకు 7 బస్సులు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఒక పెట్రోల్ బంక్ మంజూరు అయిందని త్వరలోనే మండలానికి ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తానని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో వనిత టీ స్టాల్ ను ప్రారంభించాలని సూచించారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభు త్వాన్ని మహిళలు నిండుమనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడివో విజయశ్రీ, డిపిఎం సతీష్ ఏపీఎం ప్రసాద్ రావు, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, రాపోలు మధుసూదన్ రెడ్డి,బేతి జయపాల్ రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు బేతి మంజుల, కార్యదర్శి సునీత, కోశాధికారి లక్ష్మి, సీసీలు రజిని, ఉమా, అకౌంటెంట్ మంజు, ఆపరేటర్ గాండ్ల మహేందర్, వివోఏలు ఎం హైమా, యు సుమతి,అక్కినపల్లి సరిత, వీవో అధ్యక్షురాలు వసంత, నీల మదు, మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్, సీతారామ చంద్ర స్వామి ఆలయం చైర్మన్ పండుగ బద్రి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నిర్మల్ రూరల్,సెప్టెంబర్ 24(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ శకుంతల ఆధ్వర్యంలో బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు కోలాటాలు,ఆటపాటలతో బతుకమ్మ ఆడారు.బతుకమ్మ వేడుక సందర్భంగా కళాశాల ప్రాంగణమంతా శోభాయామానంగా మారింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపల్ మంజుల,ఉపాధ్యాయులు నాగజ్యోతి,సువర్ణ, మంజుల, సంధ్యారాణి,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# నారీశక్తి పోలీసుల బతుకమ్మ సంబురాలు



**ఖానాపూర్ సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలలో నారీ శక్తి పోలీసులు పాల్గొని ఆడి పాడారు. బుధవారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థినిలు, కళాశాల సిబ్బందితో పోలీసులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా శక్తి పోలీసులు సమాజంలో మహిళలల పాత్ర గురించి వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఎస్సై జ్యోతిమని, నారీశక్తి కానిస్టేబుల్ లు మల్లీశ్వరి, నర్మదలతోపాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఉత్సవాల సందర్బంగా అన్నదానం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, (జనంసాక్షి):** దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం చేపట్టారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. అన్నపూర్ణ దేవికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మాజీ కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్, భవాని స్వాములు గోమాస తిరుపతి, క్రాంతి, అనుదీప్ పటేల్, సన్నీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఎమ్మార్వో కు వినతి



**వరంగల్ ఈస్ట్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ మండలంలో ప్రభుత్వ స్థలాలను కాపాడాలని వాటి వద్ద బోర్డు పెట్టాలని కోరుతూ బుధవారం రంగసాయిపేట 42వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు మండల తహసీల్దార్ అహ్మద్ ఇక్బాల్ వినతి పత్రం అందించారు.అదేవిధంగా చెరువులు చెరువు శిఖాలను కాపాడాలని ఈ సందర్భంగా కోరారు.కార్యక్రమంలో కొంతం మోహన్, జి మల్లికార్జున్, మధుకర్, చలపతిరావు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనం



**నల్లబెల్లి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో వాగ్దేవి యువజన కళా సమస్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు మూడవ రోజైన బుధవారం అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితులు కడివెండి ఆచార్య గణేష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజల్లు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఉడుత లావణ్య భాస్కర్ దంపతులు, మాల ధారణ భక్తులు ఉడుత దినేష్, గాజుల ప్రభాకర్, కళా సంస్థ గౌరవ అధ్యక్షులు సామల వీరన్న, బొద్దుల సాంబమూర్తి, అధ్యక్షుడు రఘుశాల ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఉడుత నవీన్, కమిటీ సభ్యులు తరుణ్, వికేష్, సుజిత్, రంజిత్, కోటిలింగాచారి, ఈశ్వర్, కిషోర్ పాల్గొన్నారు.

# 26న, కళాశాల విద్యార్థులు పోషకుల సమావేశం

**నిర్మల్ టౌన్,సెప్టెంబర్23,(జనంసాక్షి):** నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు,సంరక్షకుల సమావేశం ఈనెల 26న నిర్వహిస్తున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యా శాఖాధికారి పరుశురాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లో ఆయా కళాశాల ప్రిన్సిపాల్లు సమావేశం నిర్వహించి, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ కళాశాలలో ఉన్న మౌళిక సదుపాయాలు,విద్య,ఈవిధంగా బొడిస్తున్నారో తెలియజేయాలని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

• అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ బ్యూరో,సెప్టెంబర్ 24(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల)ఫైజాన్ అహ్మద్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా ఇప్పటి వరకు మంజూరైన ఇండ్లు,మార్కౌట్,బేస్‌మెంట్ తదితర అంశాలను సమీక్షించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నెల 30 లోపు అనుమతులు పొందిన ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తిచేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు.గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాల ని,ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచే యాలని సూచించారు.ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని,అలాగే ప్రతి దశకు సంబంధించిన ఫోటోలను నిబంధనల ప్రకారం సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభను జయప్రదం చేయండి

• ఎల్‌జెసి డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్



**గూడూరు,సెప్టెంబర్24(జనంసాక్షి):** ఈనెల 28న మానుకోటలో లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభను విజయవంతం చేయాలని లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ జేఏసీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీలమైన మనం వలసవాదులం కాదని స్వతంత్రం రాకముందే అప్లికేషన్ నైజం కాలం నుండి ఎస్టీలుగా గుర్తించబడి ఉన్నామని కొన్ని లంబాడి కుల వ్యతిరేక శక్తులు స్వార్థ రాజకీయాల కోసం వ్యక్తిగత స్వార్థం కోసం అన్నదమ్ములుగా కలిసి ఉన్న గిరిజనులను తెగల మధ్య సుచ్చు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ సభకు లంబాడి సోదరులు స్వచ్ఛందంగా వేలాదిగా తండోపతండాలుగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు సెప్టెంబర్ 28న మానుకోట వివేకానంద సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ అనంతరం ఆత్మగౌరవ సభ ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య బాలు నాయక్ గూగుల్ హరినాయక్ డాక్టర్ గోపీనాథ్ కటార్ సింగ్ బానోత్ రాజ్కుమార్ బానోత్ మంగీలాల్ బానోతు లక్ష్మణ్ నాయక్ నరసింహ నాయక్ శరత్ వీరు నాయక్ పాల్గొన్నారు.

# కెటిపిపిలో బతుకమ్మ వేడుకలు

**గణపురం, సెప్టెంబర్ 24(జనంసాక్షి):** చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బుధవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగఢ ప్రకాష్ రమణి గాయత్రి దంపతులు హాజరయ్యారు. కెటిపిపి మహిళా ఉద్యోగులు తీరొక్క పూల తో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు,, మహిళా ఉద్యోగులు, ఇంజనీర్లు, అధికారులు అసోసియేషన్, యూనియన్ నాయకులు, అర్టీజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# దుర్వాసన వస్తున్న 'చెత్త' శుద్ధి లేని అధికారులు

• మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి సింగరేణి రామప్ప కాలనీ లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నా అధికారులకు చిత్త శుద్ధి లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. రామప్ప కాలనీలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా సింగరేణి కార్మికుల ఆహ్వానం మేరకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి దుర్గమాతను దర్శించుకున్నారు. అనంతరం కాలనీలోని సింగరేణి కుటుంబ సభ్యులు గత 24 రోజులుగా అంటే వినాయక నిమజ్జనం తరువాత నుండి ఇప్పటి వరకు చెత్త తీసుకువెళ్లడం లేదని వీదులోని చెత్త కుండీలు చెత్తతో నిండి దుర్వాసన వెదజల్లుతుందని రమణా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రామప్ప కాలనీ లో పర్యటించి సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యకు గల కారణం అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రమణా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన తరువాత సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులు గత 24 రోజులుగా రామప్ప కాలనీ లో పారిశుధ్య పనులు జరగక ఎక్కడి చెత్త అక్కడే ఉండి దుర్వాసన వెదజలతున్నది అని తెలపడంతో వెంటనే పరిసర ప్రాంతాలను పరిశీలించినట్లు తెలిపారు. అయితే జీఎంతో మాట్లాడి విషయం తెలుసుకోవడం జరిగిందని, ఈ పారిశుధ్య పనులు చేసే వారి కాంట్రాక్ట్ సమయం ఐపోయి కొత్త టెండర్ పిలవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో స్థానిక రాజకీయ నాయకుల ప్రమేయంతో టెండర్ సెలక్షన్ కాకుండా ఉన్నదని విమర్శించారు. ఏదీ ఏమైనా జనరల్ మేనేజర్ ని కోరేది ఒక్కటేనని, త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని, వేరే చోట పనిచేస్తున్న వారిలో కొంతమంది సిబ్బందిని ఇక్కడ పారిశుధ్య పనులకు వినియోగించుకొని, సీజనల్ వ్యాధుల భారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరారు.



# ఎమ్మెల్యేను సన్మానించిన ఓసి త్రీ వాల్వో డ్రైవర్స్ బ్లాస్టింగ్ కార్మికులు



**గణపురం, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** గణపురంమండలం పరశురాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల సింగరేణి ఓసి త్రీ లో పనిచేసే ప్రైవేట్ వాల్వో డ్రైవర్స్ బ్లాస్టింగ్ కార్మికుల సమస్యల గురించి కృషి చేసి సమస్యను పరిష్కారం చూపినందుకు వాల్వో డ్రైవర్స్ బ్లాస్టింగ్ కార్మికులు కలిసి భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారిని బుధవారం క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్మికులకు ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకు రావలని ఎమ్మెల్యే అన్నారు. కార్మికులు అందరూ ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేట్ కార్మికులకు దసరా బోనస్ గా 5500 రూపాయలు ఇచ్చినందుకుగాను భూపాల్ పల్లి జిల్లా సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎంరేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాస్టింగ్ డైవర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాలను సందర్శించిన ఢిల్లీ నేషనల్ రూరల్ లవ్లీ ఫుడ్ మిషన్ సభ్యులు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** మండలంలోని జల్లి, పాపయ్యపేట గ్రామాలను ఢిల్లీ నుండి నేషనల్ రూరల్ లవ్లీ ఫుడ్ మిషన్ సభ్యులు సందర్శించారు. స్టడీ టూర్ లో భాగంగా గ్రామాలలోని స్నేహ సంఘాలు, ఉబసిటిల పనితీరు పై శివంగి కర్మాకర్, తసి చోఏధన్ లు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డి డీపీఎం అనిల్, ఏపిఎం తిలక్, సిసిలు సుజాత, మాణిక్యం, కట్టయ్య, మంజుల, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, కవిత, మాధవి, వివోఏలు అస్మా, పర్వీన్, జ్యోతి, అనిత, స్వరూప, స్నేహ సంఘాల సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ వీడియోలకు ప్రోత్సాహకాలు



**నిర్మల్ రూరల్ ,సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** జిల్లాలో జరుగుతున్న బతుక మ్మ సంబరాలను మరింత ఉత్సాహభరితంగా మార్చేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు.బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు,బతుకమ్మ గ్రూపులు తీసిన వీడియోలను కలెక్టరే ట్ కంట్రోల్ రూమ్‌కి పంపితే,అందులో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రోత్సాహకాలు అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు.రెండు నిమిషాల లోపు నిడివి గల హై క్వాలిటీ వీడియోలను ఈ నెల 30లోగా పంపాలని సూచిం చారు.ఎంపికైన వీడియోలను జిల్లా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్టు చేస్తామని తెలిపారు.ఆసక్తి గల వారు తమ వీడి యోలను వాట్సాప్ నంబర్ 91005 77132 కి పంపాలని కోరారు. వీడి యో పంపేటప్పుడు వ్యక్తి పేరు లేదా బతుకమ్మ గ్రూప్, చిరునామా, మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పర్వతగిరిలో శ్రీ దేవి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

• రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

**పర్వతగిరి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో గుడివాడ ప్రాంగణంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో శ్రీ దుర్గామాత దేవి నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా బుధవారం ఆలయానికి చేరుకొని అమ్మవారికి దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, సొసైటీ ఛైర్మన్ యం.మనోజ్ గౌడ్, మాజీ రైతుబందు జిల్లా సభ్యులు చింతపట్ల సోమేశ్వరరావు, మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు, రంగు కుమార్ గౌడ్ (ఫెర్టిలైజర్) జంగా వీరమల్లు, యూత్ నాయకులు తేజవత్ వినీత్ నాయక్, దారావత్ మారు తీ నాయక్, సోషల్ మీడియా నాయకులు చిన్నపెల్లి అజయ్ పాల్గొన్నారు .

# నేటి నుంచి రెవెన్యూ గ్రామ సభలు



**పాలకుర్తి, సెప్టెంబరు 24(జనంసాక్షి):** ఈ నెల 25 నుంచి అక్టోబరు 6 వరకు సాధాబైనామాల పరిశీలన కోసం గ్రామాల్లో సభలు నిర్వహి స్తున్నట్లు తహసీల్దార్ నాగేశ్వరాచారి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 25న చెన్నూరు. అయ్యంగారిపల్లి, బమ్మెర, 26న వావిలా ల, తిర్మలగిరి, ఈరవెన్ను, 27న మంచుప్పుల, కోతులబాదు, మల్లంపల్లి, 29న గూడూరు. లక్ష్మీనారాయణపురం, విస్నూరు, 30న దర్దేపల్లి, మైలారం, శాతాపురం, అక్టోబరు 4న ముత్తారం. తీగారం, తొర్రూరు, 6న పాలకుర్తి, కొండాపురం, వల్మిడి గ్రామాల్లో సభలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు.

# పారిశుద్ధ కార్మికులకు పండుగ పూట పస్తులేనా



**కాటారం సెప్టెంబర్ 24( జనం సాక్షి):** గ్రామ పంచాయతీల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులు దసరా పండుగ వేళ వేతనాలు రాక రెండు నెలలు గడిచింది. జీతం రాక గాసం కొరత ఏర్పడి కుటుంబాలను గడపలేక నానా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండగకు కుటుంబంలో భార్యకు పిల్లలకు కొత్త బట్టలు కొనియాలనేది తెలంగాణలో ఒక నానుడి కానీ , జీతాలు రాక చిన్న జీతంతో విల్లదీయలేక నానా ఇబ్బంది పడుతున్నామని వారి ఆవేదన, సహజంగా తెలంగాణలో ప్రతి కుటుం బం దసరాకు కొత్త బట్టలు గాజులు కొత్తవి కొనియాలనేది సమాజంలో జరుగుతున్న విషయం కుటుంబంలో ఉన్నా లేకున్నా కుటుంబ యజమాని సంప్రదాయాలను పాటించాలని కోరిక ఉంటుంది. పండగపూట పక్కింటి వారికి వెళ్లి అప్పులు అడుక్కొని కాలం నడిపించే పరిస్థితి ఏర్పడిందని వారి కుటుంబాలు ఆవేదన తెలంగాణలో ప్రతి ఉద్యోగికి సహజంగా జీతాలు వస్తా ఉన్నాయి. వారి కుటుంబాలు కూలి చేసుకునే కుటుంబాలు కూడా సమయానికి పండగను జరుపుకునేందుకు వారికి అవకాశాలు ఉన్నాయి. కానీ గ్రామపంచాయతీలో పని చేసే వారికి ఇలాంటి అవకాశం లేక కేవలం జీతం పైనే ఆశలు పెంచుకుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామాల్లో శుభ్రత లేకుంటే అనేక అంటువ్యాధులు డెంగ్యూ వ్యాపించే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎవరికి ఇచ్చినా ఇవ్వకపోయినా వీరికి జీతాలు ఇవ్వాలని గ్రామీణ ప్రజలు కూడా కోరుకుంటున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుధ్యం పటిష్టమైన అంశం, ప్రస్తుతం గ్రామాల్లో రోడ్లన్నీ చిత్తడిగా ఉంటాయి . దీనివల్ల అనేక అంటూ వ్యాధులు వ్యాపిస్తా ఉంటాయి. పిల్లల చదువులకు ఫీజు కట్టాలి దసరా వాయిదా. ప్రైవేట్ స్కూల్ చదివించి పిల్లలకు సహజంగా ఫీజులకు దసరా వాయిదా పెడతా ఉంటారు. కానీ వీరికి వచ్చే జీతం రాకపోవడం పిల్లల్ని రేపు దసరా తర్వాత చేర్చుకోవడానికి ఎన్నో ఇబ్బందులు ఉంటాయి . వీరు చిరు ఉద్యోగులు ఉద్యోగం నమ్ముకొని పని చేస్తా ఉన్నారు. వేరే ఆదాయం ఉండదు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు విడుదల చేయాలని కోరుకుంటున్నారు.

# కమిషనర్‌ను కలిసిన కొలిపాక సతీష్



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 24 ( జనం సాక్షి ) :** ఘనపూర్ మున్సిపాలిటీ కమిషనర్ రాధకృ ష్ణని కాంగ్రె స్ జిల్లా నాయకుడు కొలిపాక సతీష్ ఆధ్వర్యం లో మాజీ ఉప ముఖ్యమ ంత్రి,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాను సారం కలవడం జరిగి ంది. మున్సిపా లిటీ పరిధిలో నేషనల్ హైవే పైన లైట్లు వెలగడం లేద ని, మున్సిపాలిటీ పరిధిలో కొన్ని డ్రైనేజీలు సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, బతుకమ్మ పండుగ నాడు మొదటి రోజు లైట్లు లేక,డిజెలు లేక ఇబ్బందులు ఎదురవ్వడం వంటి సమస్య ల పరిష్కారించాలని కోరడం జరిగింది అని సతీష్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కమిషనర్ తెలుపడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దాదా పు వెయ్యి కోట్ల రూపాయల పైన అభివృద్ధి కార్యక్రమా లు చేస్తుంటే సంతోష పడాల్సింది పోయి కొందరు నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని,ఇకనైనా చౌకబారు విమర్శలు మనుకోకుంటే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో తిరుమల నాథ స్వామి దేవాలయ డైరెక్టర్ గట్టు ప్రశాంత్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ మామిండ్ల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, సీనియర్ నాయకులు పొన్న మధు, ఎన్ఎస్ యూఐ నాయకులు నీలా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్24 ,(జనంసాక్షి)** నిర్మల్ పట్టణ అభివృద్ధికి భారీగా 57 కోట్ల రూపా యల నిధులు మంజూరుకు కృషి చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చిత్రపటానికి బీజేపీ పట్టణ నాయకులు ప్రియదర్శిని నగర్, గాంధీచౌక్ లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాలకులు పట్టణ సుందరీకరణ పేరిట నిధులను పక్కదారి పట్టించి ధనార్జన చేసుకున్నారని అన్నారు. ఫుట్ పాత్ ల నిర్మాణం పేరిట నిధులను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. నిర్మల్ పట్టణ అభివృద్ధికి గతంలో ఎన్నడు లేని విధంగా 57 కోట్ల నిధుల మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేయడం హర్షణీయం అన్నారు. ఇందులో సీసీ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణానికి 15 కోట్లు, కేంద్ర ప్రభుత్వ స్వచ్ భారత్ మిషన్ పథకం ద్వారా 42 కోట్లతో ప్లాంట్ ల ఏర్పాటుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, జిల్లా యువమోర్చా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, ప్రియదర్శిని నగర్ వార్డ్ ఎ సీనియర్ నాయకులు ఆడేపు సుధాకర్, గవాస్కర్, యువ నాయకులు జుట్టు దినేష్, శ్రీరామోజు నరేష్, కొండాజి ఒడ్నాల రాజు, కన్నా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సేవా తరుణి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




**తొర్రూరు , సెప్టెంబర్ 24 ( జనం సాక్షి)**లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆఆధ్వర్యంలో అధ్యక్షతన మంగళవారం రాత్రి పట్టణ కేంద్రంలోని లయన్స్ భవన్ లో ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. సేవా తరుణి సభ్యులందరూ అలనాటి బతుకమ్మ పాటలు కోలాటాల మధ్య ఆటపాటలతో చిన్నపిల్లల వలె తమని తాము మైమరిచిపోయి మూడు గంటల పాటు ఎంతో సరదాగా, ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పూలతో నిర్వహించే ఏకైక పండుగ దేశంలోనే బతుకమ్మ పండుగ అని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రత్యేకమైన వని వాటిని అందరూ గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ లయన్ లేడీ ఆఫ్ ద డిస్టిక్ లయన్ డాక్టర్ రాజేశ్వరి,తొర్రూరు క్లబ్ లయన్ పెద్దలు పి డి జి లయన్ డాక్టర్ గీతా రాజేందర్ రెడ్డి, గ్యాట్ లీడర్స్ లయన్ టి.విజయ వెంకట్ రెడ్డి, లయన్ డాక్టర్ రాధా కిరణ్ కుమార్, లయన్ ఆర్. శ్రీదేవి వెంకన్న, లయన్ యాదగిరి రెడ్డి, సేవా తరుణి చార్టెడ్ ప్రెసిడెంట్ అండ్ జీఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరు శారద, రీజియన్ చైర్ పర్సన్ లయన్ దామెర సరేష్, జోన్ చైర్ పర్సన్ లయన్ వజినపల్లి దీప,డిస్టిక్ క్యాబినెట్ మెంబర్స్ లయన్ డాక్టర్ ఎస్ నాగవాణి, లయన్ రజిత, లయన్ వజినపల్లి శైలజ,లయన్ మాధవ పెద్ది వాణి,సెక్రటరీ లయన్ కూన పద్మావతి, ట్రెజరర్ వేముల మంజుల, సేవా తరుణి మిత్ర బృందం పాల్గొన్నారు.

# కరుణ రెడ్డికి డాక్టరేట్

## మహిళా సాధికారతకు నిదర్శనం

## జేఎన్‌టీయూలో గోల్డ్ మెడల్... ఇన్స్పైర్ ఫెలోషిప్ అవార్డు



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 24 (జనంసాక్షి):** 'ఆడపిల్ల చదువుకోలేదు, వంటింటికే పరిమితం' అనే సామెతను తిరగరాస్తూ, మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని నిరూపించారు జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన కరుణ రెడ్డి. కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో కెమిస్ట్రీలో పూర్తి సమయం పరిశోధన చేసి, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురణలు సాధించి, పీహెచ్‌డీ థీసిస్ సమర్పించిన ఆమె, మూల్యాంకనం, ఇంటర్వ్యూ అనంతరం డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'డిజైన్, సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఇండోల్ థైజోలోపిరిడిన్ బేస్డ్ హెటెరోసైక్లిక్ కాంపౌండ్స్ అండ్ దేర్ బయోలాజికల్ సైన్స్' అనే అంశంపై ప్రొఫెసర్ చిట్టిరెడ్డి వెంకటరమణ రెడ్డి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసి, జేఎన్‌టీయూలో జరిగిన 14వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

కరుణ రెడ్డి జేఎన్‌టీయూ హైదరాబాద్ క్యాంపస్‌లో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివి, యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి, 7వ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ ఘనతతో భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ) వారు ప్రతిష్ఠాత్మక ఇన్స్పైర్ ఫెలోషిప్ అవార్డు కోసం ఆమెను ఎంపిక చేశారు. ఈ ఫెలోషిప్‌తో ఐదేళ్లపాటు కెమిస్ట్రీలో పరిశోధన కొనసాగించారు. ఆమె భర్త, జేఎన్‌టీయూ హెచ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ షాడగొండ కరుణాకర్ రెడ్డి, 2014లో అదే యూనివర్సిటీ నుంచి గణితశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. భార్యాభర్తలు ఇద్దరూ ఒకే యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించడం మండల ప్రజలకు గర్వకారణంగా నిలిచింది.

జేఎన్‌టీయూ హెచ్ ఉన్నతాధికారులు, డిపార్ట్‌మెంట్ ఆచార్యులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు, మిత్రులు, కట్కూర్ గ్రామస్తులు కరుణ రెడ్డి ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సాఫల్యం యువతకు, ముఖ్యంగా మహిళలకు స్ఫూర్తిదాయకమని, ఆమె విజయం గ్రామీణ మహిళలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభినందించారు.

# బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం

## స్తంభం పల్లి పిపి గ్రామంలో అవగాహన

## అంగన్వాడి సూపర్వైజర్ నాగరాణి

మహా ముత్తారం సెప్టెంబర్ 24 (జనం సాక్షి) బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దామని అందరూ ఎంతగానో కృషి చేయాలని అంగన్వాడీ సూపర్వైజర్ నాగరాణి అన్నారు. మంగళవారం మండలంలోని స్తంభంపల్లి (పి పి) అంగన్వాడీ కేంద్రంలో మరియు గ్రామంలో బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దామని కార్యక్రమాన్ని గ్రామంలో అవగాహన కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పుష్కలంగా ఉన్న పోషక ఆహారాన్ని తీసుకుంటే చాలా మంచిదని అన్నారు. అంగన్వాడికి వస్తున్న పిల్లలకు పోషకాలు ఉన్న ఆహారాన్ని అందిస్తూ వారిని ఎత్తు బరువు చూడడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుండాలంటే పోషక ఆహారాలు తీసుకోవాలని తెలిపారు. పిల్లల పట్ల శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేస్తూ వారి పెరుగుదలకు మంచి ఆలోచనతో మంచి చదువును అందించే విధంగా తల్లిదండ్రులు ఎంతో కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో సమస్యలు ఉంటే నాకు సమాచారం తెలుపాలి అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిసరాల పరిశుభ్రత మరియు పిల్లలను ఎప్పటికప్పుడు చేతులు శుభ్రం చేయించుకుంటూ టీచర్లు పిల్లలపై దృష్టి ఉంచాలని టీచర్లకుసూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్న సేవలను గ్రామస్తులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. బాలికలను రక్షించి బాలికలను బాగా చదివిస్తే మనం ఎంతో సమాజానికి తోడ్పడ్డ వాళ్లమయితామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ నాగరాణి, మహిళా సాధి కారిత ఐ సి కోఆర్డినేటర్ అనూష, జనరల్ స్పెషలిస్ట్ మమతా కమ్యూనిటీ ప్రసాద్ అంగన్వాడీ టీచర్లు జాడి స్వరూప, జాడి స్వరూప, ఆయా గర్భవతులు,బాలింతలు, పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు చెన్నూరు విద్యార్థినులు



పాలకుర్తి, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) ఈ నెల 25, 26, 27 తేదీల్లో నిజామాబాద్ జిల్లా మక్తల్ లో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని చెన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిలువేరు రేవతి, మంచాల అంజలి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుస్కూరి రమేష్ తెలి పారు. మండల కేంద్రంలో రమేష్ మాట్లాడుతూ చెన్నూరు జెడ్పీఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు రేవతి, అంజలి ఇటీవల స్టేషన్ఘన్పూర్ మండలం చాగల్లులో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబచరచడంతో నిజామాబాద్ జిల్లా మక్తల్లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొడిశాల అశోక్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, శోభ, శ్రీహరి, ఉమారాణి, వెంక టేష్, క్రాంతికుమార్. దనలక్ష్మీ, వరలక్ష్మీ, చైతన్య, వకుళ, మేరీ ఫాతీమా అభినందించారు.

## పేద ప్రజల కడుపు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 24 ( జనం సాక్షి ) :స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడి యం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు ప్రభుత్వ సంక్షేమ పథకా లు పారదర్శకంగా అమలవుతాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.చిల్పూర్ మండలకేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబా రక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్య క్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత ఎమ్మెల్యే పనులు, పథకాలు, పదవులు అమ్ముకోవడమే తప్ప ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. 15ఏళ్ళు నియోజకవర్గం చాలా నష్టపో యిందని, నేను ఆ నష్టాన్ని పూడ్చే ప్రయత్నం చేస్తుంటే నన్ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని అన్నారు. అతని పేరు కూడా నేను పలకదల్చుకోలేదని, అతని పేరును ప్రజలు మర్చిపోయారు, పార్టీలు మర్చిపోయాయని ఏద్దేవా చేశారు.ఎవరెంత రెచ్చగొట్టిన నేను రెచ్చిపోనని నా ధ్యాస అంతా నియోజకవర్గ అభివృద్ధి పైన మాత్ర మే ఉంటుందని వెల్లడించారు.నియోజకవర్గ అభివృద్ధి కి 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. నాపై ఉన్న గౌరవంతో, నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు చేస్తున్నారని అందుకు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, తహసి ల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ అర్జున్, మార్కెట్ డైరెక్ట ర్లు, దేవస్థాన డైరెక్టర్లు, ఎంపీడీవో, ఏవో, సంబంధిత అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి చేయూత

జనం సాక్షి నెక్కొండ నెక్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మికుడు ఈదునూరి.బిక్షపతి (కరెంటు బిక్షపతి) సతీమణి రామణిల ఇటీవల మృతిచెందగా వారి కుమారులు ఈదునూరి విజేందర్, రవీందర్ లను కలిసి 50 కిలోల రైస్ తో పాటు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న మానవతావాది చల్లా రగోత్తంరెడ్డి,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఈదునూరి యాకయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, రైతు సంఘం సీనియర్ నాయకులు గరికపాటి కృష్ణారావు, నేతుల సారంగపాణి, ఈదునూరి ప్రభాకర్, పొట్లపెల్లి వీరస్వామి, జన్ను రవి తాళ్లపల్లి భాస్కర్ ఈదునూరి రవి (డీలర్) రిటైర్డ్ ఎంప్లాయ్ఎండి మదార్ , పలుసం ముత్తయ్య, ఈదునూరి వెంకటయ్య, చంద్రయ్య, యాకమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## షెడ్యూల్ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు ఆదివాసీలే హక్కుదారులు

### ఆదివాసి సంక్షేమ పరిషత్



నూగూర్ వెంకటాపురం 24(జనం సాక్షి):- వెంకటాపురం మండల కేంద్రంలో బోదాపురం( జి) సర్వేనెం.38లో ఉన్న ప్రభుత్వ భూములు ఆదివాసీ రైతులకు పట్టాలు మంజూరు చేయా లని వెంకటాపురం మండల తహసీల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలపై కుతంత్రాలు చేస్తూ ఆదివాసి జీవన విధానాన్ని సంస్కృతి సాంప్రదాయాలను విచ్చిన్నం చేస్తూ ఆదివాసీల చట్టాలు నిర్వీర్యం చేస్తుందని అన్నారు.ఆదివాసులను జీవన,మరణ పోరాటం లోకి నెట్టు వేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకటాపురం మండలం బోదాపురం( జి) సర్వేనెం.38 ప్రభుత్వ భూములు లో ఆదివాసి రైతులు సాగు చేసుకుంటుంటే అట్టి భూములపై ఫారెస్ట్ అధికారులతో కలిసి దౌర్జన్యంగా దుర్మార్గంగా ప్రభుత్వ ,పోడు భూముల నుంచి ఆదివాసులను తరిమి ప్రభుత్వం లాక్కోవాలని చూస్తుందని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు భూమి ,అడవి పుట్టినప్పటి నుండి ఆదివాసులు అడవిలోనే జీవిస్తున్నారని ఆయన అన్నారు.బలమైన సాక్షాదారాలు ఉన్నప్పుడు ఆదివాసులు అడివిలో అక్రమ చొరబాటుదారులు కాదని హక్కుదారులని ఫారెస్ట్ అధికారులు గమనించాలని అన్నారు. బోధపురం(జి)సర్వే నెం.38 లో 115 మంది ఆదివాసి రైతులు 20 సం,ల నుండి సాగు చేసుకుం టున్నారని అన్నారు.ఆ భూములపై ఫారెస్ట్ అధికారులు ఆదివాసి రైతులను ఫారెస్ట్ భూమి అని అడ్డగించడం సరైన విధానం కాదన్నా రు. ఆదివాసి రైతుల జీవితాలతో చెలగాటం ఆడటమే కాకుండా ఆదివాసులపై దౌర్జన్యంగా అక్రమ కేసులు బనాయిస్తూ ఆదివాసులను వేధిస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కంతి చంద్రరావు, చింత సమ్మయ్య, పొడెం సత్తిబాబు, ఇర్ప శ్రీనివాసరావు, సోడి సారయ్య, పోడెం నవజీవన్ బాబు, సోడి కృష్ణ కంతి ప్రశాంత్, కట్టం సూరయ్య, కారం సురేష్, తెల్లం ఆనంద్ కుమార్, రేగ నాగేశ్వరరావు, ఆదివాసి రైతులు, మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 24 ( జనం సాక్షి ) : కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిన సందర్భంగా భారతీ య జనతాపార్టీ మీడియాకన్వీనర్ కాదుగాయ రమేష్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా బిజెపి అధ్యక్షుడు సౌడ రమేష్ ఆదేశానుసారం చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పోలుబోయిన జోగులు అధ్యక్షతన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లా డుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్, మందుల పైన, రైతులకు సంబంధించినటువంటి వస్తువుల పైన, వాహనాలపైన జీఎస్టీ తగ్గుదల కోసం పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా, న్యాయం చేకూరే విధంగా ఈ జీఎస్టీ సవరణ సంస్కార బిల్లు తీసుకురా వడం జరిగిం దని అన్నారు. ఇందులో భాగంగా నిత్యవసర వస్తువు లు వెన్న నెయ్యి12 నుంచి 5 శాతం,కొబ్బరి నూనె, పాలు, బాదం పాలు, జీడిప ప్పు, బియ్యం 18 నుంచి 5 , రైతులకు సంబంధించిన ట్రాక్టర్స్ 12 నుంచి 5 , ట్రాక్టర్ భాగాలకు 18 నుంచి 5, గృహ సామాగ్రి, సిమెం టు 28 నుంచి 18 , ఎలక్ట్రానిక్ టెలివిజన్ 28 నుంచి 18 కి, సోలార్, వాటర్ హీటర్ సిస్టం 12నుంచి 5కు ఇలాగే అనేక వస్తువులపై జీఎస్టీ తగ్గింపు చేయడం జరిగిం దని,ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నార నితెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా జనగామజిల్లా కన్వీనర్ కదుగాయ రమేష్,బిజెపిజిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కందుకూరి రజనీకర్, బూతు అధ్యక్షులు దొరం శ్రీనివాస్, నరాల నరసయ్య, పల్లెపు కనకరాజు, వంగ శివ, బసవరాజు అనిల్, దున్నపోతు ల గణేష్, కలకొల్ల ప్రవీణ్, భాషబో యిన క్రిష్టయ్య, పోల బోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన ఆర్డీఎఫ్ విద్యార్థిని

పర్వతగిరి సెప్టెంబర్ 24 : (జనం సాక్షి) పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్%-%వనితా అచ్చుతా పాయి జూనియర్ కళాశాల విద్యార్థిని బండారి స్వాతి సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన స్వాతి తండ్రి వ్యవసాయం, తల్లి కూలి పనులు చేసుకుంటూ గడిపే సాధారణ కుటుంబం. ఉన్న ఒక ఎకరం భూమిలో అర ఎకరం అమ్మి ఆమె విద్య కోసం పెట్టుబడి పెట్టిన తల్లిదండ్రుల త్యాగం ఆమె విజయానికి పునాది అయ్యింది.ఆర్డిఎఫ్ పాఠశాలలో చదువుకొని 10/10 జిపిఎతో ఎస్ఎస్సీ పూర్తి చేసిన స్వాతి, ఆర్డిఎఫ్%-%వనితా అచ్చుతా పాయి జూనియర్ కళాశాలలో బైపిసి చేసి 974/1000 మార్కులు సాధించింది. మొదటి ప్రయత్నంలోనే ఈఎంసెట్లో 12,080 ర్యాంకు, నీట్లో అర్హత సాధించింది. తరువాత హైదరాబాదులోని ఓ ప్రైవేట్ అకాడమీలో లాంగ్టర్మ్ కోచింగ్ తీసుకుని 2023%-%24లో ఈఎంసెట్ 1300 ర్యాంకు, నీట్ 5200 ర్యాంకు సాధించింది. ఇంకా మెరుగైన ర్యాంకు కోసం 2024%-%25లో స్వంతంగా చదివి ఈఎంసెట్ 404 ర్యాంకు, నీట్ 926 ర్యాంకు సాధించింది.స్వాతి విజయం తెలిసిన వెంటనే ఆర్డిఎఫ్%-%వనితా అచ్చుతా పాయి జూనియర్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ. జనార్దన్ మాట్లాడుతూ "స్వాతి ఎంబీబీఎస్ సీటు సాధన మా కళాశాల గర్వకారణం. గ్రామీణ విద్యార్థులకూ ఉన్న సామర్థ్యానికి ఇది నిదర్శనం" అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాజు, ఏహెచ్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు జయశంకర్, శ్రీధర్, మహేశ్వర్, సంతోష్, సైదులు, గుంషావళి, ప్రవీణ్, శ్రీలత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.స్వాతి మాటల్లో.నాన్న వ్యవసాయం, అమ్మ కూలి. కానీ ఆర్డిఎఫ్ పాఠశాల వాతావరణం, అధ్యాపకుల నిరంతర ప్రోత్సాహం నన్ను పెద్ద లక్ష్యం వైపు నడిపించాయి. 'మంచి ర్యాంకు సాధిస్తావు' అని ప్రతి రోజు ప్రేరేపించారు. ప్రత్యేకంగా ఆర్డీఎఫ్-వనితా అచ్చుతా పాయి జూనియర్ కళాశాలలో లభించిన నాణ్యమైన బోధన, లైబ్రరీ, ల్యాబ్ సదుపాయాలు, అధ్యాపకుల వ్యక్తిగత శ్రద్ధ నన్ను మరింత కృషి చేయించేలా చేశాయి. ఈ ర్యాంకు సాధన కోసం రోజూ నేను 12 గంటలు చదివాను. కళాశాల యాజమాన్యం అందించిన ప్రోత్సాహంతో ఈ రోజు నేను ఎంబీబీఎస్ సీటు సాధించగలిగాను అని స్వాతి తెలిపింది.

# ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మండల కార్యదర్శి బొల్లం మమత
- గోపల గిరి రోడ్డులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద 6వ రోజు నిరసన



తొర్రూరు ,సెప్టెంబర్ 24 (జనం సాక్షి) : ఇల్లు లేని నిరుపేదలు 6 రోజులుగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోపాల గిరి రోడ్డులో బతుకమ్మలతో నిరసన తెలుపుతున్న మహిళల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బొల్లం మమత మాట్లాడుతూ వంద రోజులుగా రెండు పడక గదుల ఇండ్లను కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేసిన ఇండ్లను పంచకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. ఆరు రోజులుగా బతుకమ్మ పండుగను మహిళలు ఇంటి దగ్గర జరుపుకోకుండా డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నిరసన తెలుపుతుంటే దున్నపోతు మీద వాన పడ్డ చందంగా ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం అధికారులు స్పందించి ఇల్లు లేని నిరుపేద లబ్దిదారులకు వెంటనే ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. దేశంతో పాటు రాష్ట్రంలో కూడా మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు నిలువుదల చేసేలా ప్రత్యేక చట్టాలు తీసుకురావడమే కాకుండా పకడ్బందీగా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం బ్రతకనిద్దాం చదువుకోనిద్దాం పురుషులతో సమానంగా ఆడపిల్లలను పెంచే విధంగా ప్రభుత్వాలు సహకరించాలని అన్నారు. ఇండ్లు లేని నిరుపేద మహిళలందరూ సంఘటితంగా ఉంటూ ఇండ్లను సాధించుకునే వరకు పోరాటాలు ఉధృతం చేయాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, జిల్లా కమిటీ సభ్యులు తిరువూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మర్క సాంబయ్య, జమ్మల శ్రీనివాస్, కొమ్మనబోయిన యాకయ్య, గడ్డంపల్లయ్య, సాయిలు, మంగళపల్లి కృష్ణ, శోభ, వరలక్ష్మి, షమీనా, పుష్ప, భవాని, రాజేశ్వరి, రాధ, అరుణ, శ్రీలత 300 మంది నిరుపేద ఇల్లు లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన

చేయడం ఫలితంగా వేతనాలు బాగా తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున జీవో నెంబర్ 64 ను అమలు నిలిపివేయాలని, జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలని, 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరర్లకు తగు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రెండు జతల యూనిఫాం మరియు ఐడి కార్డు ఇవ్వాలని, 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, ఎం నాగలక్ష్మి, జయలక్ష్మి భాగ్యలక్ష్మి, కమల, విజయలక్ష్మి, సతీష్, సరిబాబు, సమ్మక్క, మౌనిక, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు సీఎం రేవంత్ రెడ్డి గొప్ప కానుక



భీమదేవరపల్లి, సెప్టెంబర్ 24 (జనం సాక్షి): మైనారిటీల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి రెండు కొత్త పథకాలను ప్రారంభించారని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పచ్చునూరి కరుణాకర్ తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని బుధవారం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో మాట్లాడుతూ ఆయన ముస్లిం మైనారిటీలు, దూదేకుల ఫకీర్ వర్గాలు ఈ పథకాల ద్వారా లభించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన కింద మహిళలకు రూ.50,000 సాయం రేవంతన్నా కా సహారా పథకం కింద ఫకీర్, దూదేకుల వర్గాలకు రూ.1 లక్ష గ్రాంట్‌తో మోపెడ్ వాహనాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకాల కోసం ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించిందని, రిజిస్ట్రేషన్లు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 6 వరకు టీజీ ఓబీఎంఎంఎస్ వెబ్‌పోర్టల్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

## సామాజిక సేవకు ప్రతిరూపం ఎన్ఎస్ఎస్

- ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ నారాయణ



తొర్రూరు, సెప్టెంబర్ 24 (జనం సాక్షి) : సామాజిక సేవకు ప్రతిరూపం జాతీయ సేవా పథకం అని ఎన్ఎస్ఎస్ కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఈసం నారాయణ అన్నారు. తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని చింతలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరంను జిల్లా కోఆర్డినేటర్ బుధవారం సందర్శించారు. గ్రామానికి రక్షిత మంచినీరు అందించే ఓపెన్ వెల్ బావి చుట్టూ ఉన్న చెత్తాచెదారం, ముండ్ల కంపను, వ్యర్థాలను విద్యార్థులు తొలగించారు. విద్యార్థులతో కలిసి నారాయణ శ్రమదానం నిర్వహించారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణతో కలిసి ఈసం నారాయణ మాట్లాడారు. ప్రత్యేక శిబిరాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం కాకతీయ యూనివర్సిటీ కి రూ.61 లక్షలు కేటాయించిందని తెలిపారు. సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ప్రతినిధులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు



## రిమ్స్ నర్సింగ్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా లక్ష్మీ

ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి): ఆదిలాబాద్ జిల్లా రిమ్స్ నర్సింగ్ కళాశాలలో పదోన్నతిపై ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ప్రమోషన్ పై వచ్చారు. కామారెడ్డి జిల్లా బాన్సు వాడ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పీ లక్ష్మి, ఆర్ శ్రీదేవిలు నియామకం అయ్యారు. ఈమేరకు బుదవారం తమ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ వారికి జాయినింగ్ ఆర్డర్ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు అందజేశారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు బడితేల రాజయ్య



మల్హర్, సెప్టెంబర్ 24(జనంసాక్షి) : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం లోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా కాటారం లోని బివిఎం గార్డెన్ లో మంజూరు పత్రాలు, సిఎంఆర్ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు అందజేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కాగలరని తెలిపారు.

## ఖమ్మంలో పలువురిని పరామర్శించిన వద్దిరాజు

ఖమ్మం, సెప్టెంబర్,24 (జనం సాక్షి): జిల్లాలో ఇటీవల మృతి చెందిన పలువురికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూసుమంచి మండలం గోపాలరావుపేటలో బుధవారం మాజీ డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శేఖర్ మాతృమూర్తి ఇంటూరి భద్రమ్మకు నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్ల గ్రామానికి చేరుకుని ఇటీవల మృతి చెందిన బండారు సూరయ్య చిత్రపటానికి అంజలి ఘటించారు. సూరయ్య భార్య, కుమారులు, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన



వెంట మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు శీలంశెట్టి వీరభద్రం తదితరులు ఉన్నారు.

## సేవకు గుర్తింపుగా చేయూత

- ఇంట్లో పనిచేసిన వ్యక్తి ఇంటి నిర్మాణానికి రూ. 25వేలు అందజేత

ఖమ్మం (జనంసాక్షి) : చిన్నప్పట్నుంచి తన ఇంట్లో పని చేసిన వ్యక్తికి గృహ నిర్మాణం చేసుకోవడం కోసం రూ. 25000 ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నాడు వెంపటి స్వామి. ఈ ఆర్థిక సహాయాన్ని తమ కుమార్తెలు అనూష ఆశల చేతులు మీదుగా అందజేశారు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎదులాపురం గ్రామంలో వెంపటి కృష్ణయ్య కుటుంబానికి కొన్ని కంటే గోపయ్య చిరకాల అభిమానులుగా ఉండటమే కాకుండా ఎంతకాలం వారింట్లో పనిచేశాడు. పొన్నగంటి గోపయ్య నూతన ఇల్లు నిర్మిస్తున్నాండంతో వెంబడి కృష్ణయ్య



కుమారుడు వెంపటి స్వామి రూ. ఇరవై ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు చిన్ననాటి నుంచి మా ఇంట్లో సేవలందించినందున మా వంతుగా ఈ ఆర్థిక సాయం చేయడం దేవుడు మాకు ఇచ్చిన వరంగా భావిస్తున్నామని వెంపటి స్వామి తెలిపాడు.

## ఇంటర్నేషనల్ గేమ్స్‌కు ఎన్నికైన రాజశేఖర్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్

నెక్కొండ (జనంసాక్షి) : నెక్కొండ మండల కేంద్రంలోని ఇటీవల తమిళనాడు స్టేట్ లోని కోయంబత్తూర్ లో జరిగిన నేషనల్ వికలాంగుల పార త్రో బాల్ గేమ్స్ లో గెలిచి బహుమతి పొంది, నెక్కొండ మండల కేంద్రంలోని ఇంటర్నేషనల్ గేమ్స్ కి ఎన్నికైన మాంకాల రాజశేఖర్ ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈదునూరి. వెంకన్న నేడు నెక్కొండలోని అంబేద్కర్ భవనంలో సన్మానించడం జరిగింది. ఇంటర్నేషనల్ గేమ్స్ డిసెంబర్లో శ్రీలంకలో జరగబోయే క్రీడలకు హాజరయ్యే రాజశేఖర్ ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ వికలాంగుల సంఘం నాయకులు వెన్ను తట్టి నెక్కొండ ప్రజల అండదండలతో నిన్ను శ్రీలంకకు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇంటర్నేషనల్ క్రీడల్లో నెక్కొండ మండలాన్ని అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్ఠ తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా



నాయకులు జంజాల యాకూబ్, మండల నాయకులు తడుగుల జనార్దన్, గారే శ్యామ్, ఈదునూరి రామచందర్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఈదునూరి యాకోబు, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈదునూరి, వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు కొంగర సూర్యారావు, వికలాంగుల సంఘం నాయకులు అప్పం రమేష్ రావుల, నరసింహారెడ్డి, పొన్నాల విజయ, పొలం దాస్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల రెండు కొత్త పథకాల కింద దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం సర్దార్ సింగ్**

**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం సర్దార్ సింగ్ ప్రకటన ప్రకారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దుతూ వారి ఆర్థిక స్థితిని మెరుగుపరిచే ఉద్దేశ్యంతో రెండు కొత్త పథకాలను ప్రకటించింది. ఈ పథకాల కింద ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు వెబ్‌సైట్ **tgobmms.cgg.gov.in**లో స్వీకరించబడుతున్నాయి. అర్హత కలిగిన మైనార్టీ అభ్యర్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

"రేవంత్ అన్నా కా సహారా" పథకం కింద ఫకీర్ దుడికిల వా మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హత గల మైనార్టీ వ్యక్తులకు ఆర్థికంగా స్వయం సమృద్ధి కలిగించేందుకు 100% సబ్సిడీతో సుమారు 1 లక్ష రూపాయల విలువైన ఆటో (మూడు చక్రాల వాహనం), సాధారణ బైక్ లేదా ఎలక్ట్రిక్ బైక్ ప్రభుత్వం అందిస్తుంది. వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. గత 5 సంవత్సరాలలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి ఏ విధమైన ఆర్థిక సహాయం పొందలేదని సెల్ఫ్ డిక్లరేషన్ (ప్రమాణపత్రం) సమర్పించాలి. ఆన్‌లైన్ కుల ధ్రువపత్రం, నివాస ధ్రువపత్రంగా ఆధార్ కార్డు / రేషన్ కార్డు, వయస్సు ధ్రువపత్రంగా ఓటర్ ఐడీ / ఆధార్ కార్డు దరఖాస్తు ప్రతులు అప్‌లోడ్ చేయాలి.

'ఇంద్రమ్మ మైనారిటీ మహిళా యోజన' పథకం కింద పేద, విధవలు, అనాథలు, అలాగే బలహీన వర్గాలకు చెందిన మైనారిటీ మహిళలను స్వయం ఉపాధి పొందేలా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం రూ.50,000 రూపాయల వన్‌టైమ్ గ్రాంట్ అందిస్తుంది. వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీసం 5వ తరగతి విద్యార్హత కలిగి ఉండాలి. ముస్లింలు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు వంటి మైనారిటీ మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్ కార్డు / రేషన్ కార్డు (నివాస ధ్రువపత్రం), ఓటర్ ఐడీ / ఆధార్ కార్డు (వయస్సు ధ్రువపత్రం), ఆదాయ ధ్రువపత్రం (నగర ప్రాంతాల్లో గరిష్టంగా రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో గరిష్టంగా రూ.1.5 లక్షలు వార్షిక ఆదాయం మాత్రమే ఉండాలి. పెళ్లైన మహిళలు – భర్త ఆధార్ కార్డు ప్రతులు, పెళ్లి కాని మహిళలు – తల్లిదండ్రుల ఆధార్ కార్డు ప్రతులు, గత 5 సంవత్సరాలలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి ఏ విధమైన ఆర్థిక సహాయం పొందలేదని సెల్ఫ్ డిక్లరేషన్ సమర్పించాలని, పూర్తి వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయం,1వ అంతస్తు, సంక్షేమ భవన్, ములుగు. చిరునామాను సంప్రదించాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మరిపెడ విద్యార్థి



**మరిపెడ సెప్టెంబర్ 24(జనంసాక్షి) :** మరిపెడ మండలంలోని మరిపెడ జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు మరియు సీనియర్ ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్ బుధవారం తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాంపులో పాల్గొన్న ఎస్కే. అఫ్రీన్ ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనందుకు విద్యార్థి ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జె. రాజకుమారి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**

**మహదేవపూర్, సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** అన్నారం గ్రామానికి చెందిన వేమునూరు బుచ్చిరెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందినందున మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మృతుని దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. స్థానిక మాజీ సర్పంచ్ రత్న పద్మ. మొండన్న. మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు. మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమత మనోహర్. కాళేశ్వరం మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత.మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు. తడుకలరమేష్. వేన్నపరెడ్డిమల్లారెడ్డి. నగునూరి కిష్టయ్య. తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన స్రవంతి నాయక్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 24(జనం సాక్షి):** శ్రీకల్ప సోషల్ సర్వీసెస్ జనగాం వారి ఆధ్వర్యంలో మహిళ లకు కుట్టు శిక్షణ, బ్యూటీషన్ల కోర్స్, హోమ్ నీడ్ ప్రోడక్ట్ షాంపూ, ఫినయిల్, సర్ఫ్ కోర్స్ లలో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించారు.

మహబూబాబాద్ పరిసర గ్రామాల్లో ఉండే మహిళలు, యువతలు ఎందరో వాళ్ళ సొంత కాళ్లపై నిలబడాలి అనుకునే వాళ్ళకి మంచి అవకాశం. ఇంట్లో వాళ్లకి చేదోడు వాదోడు గా ఉండాలి అనే మహిళలకు మీ సంకల్పం కి మేము తోడుగా ఉంటాం అని చైర్మన్ కల్పలత, స్రవంతి నాయక్ తెలిపారు. అందులో భాగంగా మహబూబాబాద్ వాస్తవ్యులు స్రవంతి మోహన్ నాయక్ దంపతులకు కుమారుడు యాషిత్ శ్రీరామ్ నాయక్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమంన్ని ప్రారంభించాము అని శ్రీకల్ప సోషల్ సర్వీస్ చైర్మన్ కల్పలత అన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పెద్దవంగర సెప్టెంబర్ 24(జనం సాక్షి) :** మండలంలో గంట్లకుంట గ్రామంలోని చింతల కుంటలో ఉన్న స్థంభానికి డిష్ వైర్ మరమ్మతుల కోసం వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతి చెందాడు బుధవారం అవుతాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకుడు కమ్మగాని అశోక్,మరణించటంతో అక్కడికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు,తరువాత ఉప్పరగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మెరుగు అర్వపల్లి తల్లి మెరుగు నర్సమ్మ మరణించిన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన వారి వెంట మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్, సుధీర్,దుంపల సమ్మయ్య,మాజీ సర్పంచ్ చింతల భాస్కర్ రఘు,చిలుక బిక్షపతి,గ్రామం నాయకులు తదితరులు ఉన్నారు...

## కొత్తపల్లిలో పాముకాటుతో మృతి చెందిన

# కమలమ్మ కుటుంబానికి పోలీసుల సాయం



**భీమదేవరపల్లి సెప్టెంబర్:24(జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పాముకాటుతో మృతి చెందిన లావుడియా కమలమ్మ కుటుంబానికి బుధవారం ముల్కనూర్ పోలీసులు సానుకూలంగా స్పందించారు. ముల్కనూర్ ఎస్సై రాజు ఆధ్వర్యంలో ఆర్థికంగా కష్టాల్లో ఉన్న కుటుంబానికి ముల్కనూర్ పోలీసులు 50 కేజీలు బియ్యం అందజేశారు. గ్రామీణుల సమస్యలపై పోలీసుల స్పందనతో ముల్కనూర్ పోలీసులు ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఈ చర్య ద్వారా గ్రామంలో పోలీసుల ప్రజాప్రతిష్టను పెంపొందిస్తూ సానుకూల సేవలను అందించడంలో వారికి గ్రామస్థులకు అభినందనలు తెలిపారు.

## వరంగల్ ఏసీపీ కార్యాలయం తనిఖీ చేసిన సీపీ

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :** వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం వరంగల్ డివిజినల్ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఏ. ఎస్పీ శుభం పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యాలయ పరిసరాలను పరిశీలించడంతో పాటు ఏసీపీ కార్యాలయంనాకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడం. తో పాటు ఏసిపి స్థాయిలో డివిజన్ పరిధిలో దర్యాప్తు చేపట్టిన కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్ట్, ఎస్.టి,ఎస్.ఎస్పీ కేసుల స్థితి గతులపై సీపీ ఏ.ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు.



## విద్యార్థుల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం: డీఐఈఓ

**నెక్కొండ (జనంసాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూ కళాశాలల్లో విద్యార్థుల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ ఆదేశానుసారం బుధవారం నాడు నర్సంపేట, నెక్కొండ ప్రభుత్వ జూ.కళాశాలల్లో నిర్వహించబడిన తల్లిదండ్రులు–ఆధ్యాపకుల(పీటీఎం) సమావేశాలల్లో పాల్గొని పలు అంశాలను తెలియ జేసారు. విద్యార్థుల, అధ్యాపకుల హాజరు మెరుగుదల కోసం ముఖ గుర్తింపు హాజరు(ఎఫ్ ఆర్ ఎస్) పద్ధతిని, పోటీ పరీక్షలను ఎదుర్కోవడానికి ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ సంస్థలతో ఒప్పందం చేసుకొని విద్యార్థులకు ఆన్ లైన్ తరగతులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. కళాశాలల్లో వసతుల మెరుగుదలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసుకొని మైనర్ రిపేర్లు, ఆట సామాగ్రి తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. కళాశాలల్లో నిర్వహించే అంతర్గత పరీక్షలు, పలు క్రీడా–సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని అన్నారు. విద్యార్థుల సర్వాంగీణ వికాసం కోసం ప్రభుత్వ పరంగా తీసుకునే చర్యల్లో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సంపత్ కుమార్, కరుణశ్రీ, టీచింగ్, నాన్–టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డును కప్పేస్తున్న పిచ్చిమొక్కలు!

**స్థానిక న్యాయకుల సహకారంతో తొలగింపు**

**గంగారం సెప్టెంబర్ 24 (జనం సాక్షి) :** రహదారికి ఇరువైపులా మొలిచిన పిచ్చిమొక్కలు పెరుగుతూ రోజురోజుకూ రోడ్డుపైకి వ్యాపిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం ఎదురుగా వాహనం కనబడక యాక్సిడెంట్ కావడంతో వ్యక్తి మరణించడం జరిగింది అంతేకాకుండా ఒకవేళ అత్యవసర పరిస్థితిలో ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయాలంటే వారికి గగనమే అవుతోందాని సమాచారాన్ని తెలుసుకున్న మంత్రి సీతక్క వెంటనే స్థానికంగా ఉన్న నాయకులకు సమాచారం అందించగా గంగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, శ్రీ కోదండ రామాలయ చైర్మన్ సైప సురేష్ మరియు స్థానిక ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించార్ దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఈన్ని రోజులు ఈ రోడ్లపై వెళ్లాలంటే ప్రాణాలని అరిచేతిలో పెట్టుకొని వెళ్లేవారమని రోడ్డుకు ఇరువైపు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం చాలా సంతోషంకరమని మంత్రి సీతక్కి రుణపడి ఉంటామని వారి యొక్క ఆనందాన్ని వ్యక్తపరిచారు

## జేఎన్టీయూ హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో బతకమ్మ ఉత్సవాలు

**మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 24(జనం సాక్షి):** బుధవారం మహబూబాబాద్ లోని జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా బతకమ్మ ఉత్సవాలను ఇంజనీరింగ్ కళాశాలలో మొట్టమొదటిసారిగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థిని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బతుకమ్మ పండుగను కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులతో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

